

అంబేద్కర్ పేరు కొనసాగింపుపై హర్షం

ప్రజాశక్తి - నిడదవోలు

విదేశీ విద్యానిధి పథకానికి అంబేద్కర్ పేరును కొనసాగిస్తూ జీఒను జారీ చేయడం పట్ల కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. కంసాలిపాలెంలో దళిత నాయకులు సరిపల్లి రమణ అధ్యక్షతన దళితుల సమావేశంలో రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైసిపి సర్కారు హయాంలో రాజ్యాంగ నిర్మాత పేరు మీద ఉన్న విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేసి జగనన్న విదేశీ విద్యాకానుకగా పేరు మార్చారన్నారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఆందోళన నిరసనలు వ్యక్తం చేసినా వైసిపి సర్కారులో చలనం లేదన్నారు. నూతన ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా పేరు మార్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. దళిత నాయకులు సరిపల్లి రమణ మాట్లాడుతూ గ్రామంలో దళితులకు కేటాయించిన శ్మశాన వాటికను సరిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీలి పండు, గుంపుల జాన్, సత్తి, కనకరత్నం పాల్గొన్నారు.

వారు దాచారు.... వీరు దోచేస్తున్నారు

- మండలంలో ఆగని ఇసుక దోపిడీ
- యథేచ్ఛగా వాహనాలపై రవాణా

ప్రజాశక్తి - కడియం

గత ప్రభుత్వ హయాంలో ఇసుకను డంప్ చేసి దాచేస్తే... ఇప్పుడు అలా దాచిన ఇసుకను నేటి ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు దోచేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటి వరకూ మీరు దోచుకున్నారు... ఇప్పుడు మా వంతు అన్న చందంగా ఉంది కడియం మండలంలో అక్రమార్కుల వ్యవహారం. రాత్రి పగలు తేడా లేకుండా కోట్లాది రూపాయలు విలువ చేసే ఇసుకను బహిరంగంగానే దోచుకుపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

కడియం మండలంలోని బుర్రిలంక- వేమగిరి ఇసుక ర్యాంప్ సమీపంలో ఏటి గట్టు వద్ద గత ప్రభుత్వంలో గుత్తేదారులు ఇసుకను నిల్వ చేశారు. గోదావరి వరదలు వస్తే ఇసుక తవ్వకాలకు బ్రేకులు పడతాయని ముందుగానే వారు ఇసుకను డంప్ చేసుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇసుక తవ్వకాలు నిలిచిపోయాయి. దీంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. పైగా వర్షాకాలం కావడంతో గోదావరికి వరదలు వస్తాయి. ఈ సమయంలో ఇసుకను అధిక ధరకు అమ్ముకుని జేబులు నింపుకుందామనే ముందుచూపుతో లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను గుట్టలుగా పట్టభూముల్లో నిల్వచేశారు. ఇంతలో ఎన్నికల నియమావళి రావడంతో గోదావరి నదిలో ఇసుక ర్యాంపు నుంచి ఇసుక తవ్వకాలు ఆగిపోయాయి. జిల్లాలో అన్ని ర్యాంపులను కలెక్టర్ పరిశీలించి ఇసుక తవ్వకాలను నిలిపేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అధికార యంత్రాంగం కొత్త ప్రభుత్వ ఏర్పాటులో నిమగ్నమై ఉండగా గత మూడు రోజులుగా ఎటువంటి రసీదులు ఇవ్వకుండా గతంలో వారు దాచిన ఇసుకను వీరు దోచేస్తున్నారు. ఆరు యూనిట్ల లారీ ఇసుక లోకల్ వాళ్లకు రూ.9 వేలు, నాన్ లోకల్‌కు రూ.11 వేలకు అమ్ముకుంటూ కొందరు అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకుంటున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై రెవెన్యూ శాఖ అధికారులను వివరణ కోరగా ఇసుక తరలింపునకు సంబంధించి తమకు ఎటువంటి సంబంధం, సమాచారం లేదంటున్నారు. జిల్లా మైనింగ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరగా తర్వాత సమాచారం ఇస్తామంటూ తప్పించుకుంటున్నారు. అనంతరం స్పందించడం లేదు. ఇంతా తెలిసినా ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు అధికారులు. తమ ప్రభుత్వం వస్తే ప్రతి పేదలకు ఇసుకను ఉచితంగా అందజేస్తామంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, మంత్రులు, ఎంఎల్‌ఎలుగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఈ తతంగం జరగడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు, నూతన ప్రజాప్రతినిధులు స్పందిస్తారో లేక నిమ్మకుంటారో వేచి చూడాలి.



లారీల్లోకి ఇసుకను లోడ్ చేస్తున్న యంత్రాలు



తరగిపోతున్న ఇసుక

ఎంఎల్‌ఎల ప్రమాణస్వీకారం

అమరావతిలోని శాసన సభలో జిల్లాకు చెందిన ఎంఎల్‌ఎలు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా నిడదవోలు ఎంఎల్‌ఎ కందుల దుర్గేష్‌తో పాటు ఎంఎల్‌ఎలు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకట్రాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చియ్యచౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు.



ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి సిటీ



మద్దిపాటి వెంకట్రాజు, గోపాలపురం



ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు



బత్తుల బలరామకృష్ణ, రాజానగరం



నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి

డయేరియా ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

డయేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, జిల్లాలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి, కలెక్టర్లు, వైద్య ఆరోగ్య ఇతర శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్, వైద్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడారు. డయేరియాపై ప్రజల్లో చైతన్యం కోసం ఇప్పటి వరకూ రెండు వారాల కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆమేరకు జిల్లా స్థాయిలో సూక్ష్మ స్థాయి ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. 5 ఏళ్ల లోపు చిన్నారులకు ఒఆర్ఎస్, జింక్ సప్లిమెంటరీ అందచేయాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సమాచారం, అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, శుద్ధమైన త్రాగునీరు, అనుబంధ శాఖల, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆమేరకు మునిసిపల్, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ, విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాల్సి ఉందన్నారు. మలేరియా, డెంగీ, తదితర అంశాలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించడం చాలా అవసరం అన్నారు.వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే ఐదేళ్ల లోపు చిన్నారులకు అవసరమైన ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచామన్నారు. ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

క్విజ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్వామి వివేకానంద యువజన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్విజ్ పోటీలకు సంబంధిం చిన బ్రోచర్‌ను శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో క్విజ్ కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, డిఆర్ఒ జి.నరసింహులు, నిర్వాహకులు రాఘవేంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దాడి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి స్వామి వివేకానంద యువజన సమితి కృషి చేయడం అభినందనీయమన్నారు. క్విజ్ పోటీలపై జిల్లా విద్యా అధికారి అధికారి ద్వారా అందరికీ సమాచారం తెలియ జేయాలని సూచించారు. జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్, వివేకానంద రచనలపై పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. మూడు కేటగిరీల్లో పాఠశాల స్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా విభాగాల్లో గెలుపొందిన విజేతలకు 2025 జనవరి 12న వివేకానంద జయంతి సందర్భంగా బహుమతులు అందిస్తామన్నారు. నిర్వాహకులు ఎస్.రాఘవేంద్రరావు వివరాలు తెలియజేశారు. జూనియర్ విభాగంలో 5, 6 తరగతుల విద్యార్థులకు, సీనియర్ విభాగంలో 7, 8 తరగతుల విద్యార్థులకు, మాస్టర్ విభాగంలో 9, 10 తరగతుల విద్యార్థులకు పోటీలు ఉంటాయన్నారు. స్క్రీనింగ్, ప్రాథమిక, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ విధానంలో పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 9441781525 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు 100 చెల్లించిన వారికి రూ.1000 విలువైన కౌటిల్య ఎడ్యుకేషన్ యాప్‌ను ఉచితంగా అందిస్తామన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 10 మంది ఎంపిక

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక దివాన్ చెరువు విజేస్ ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మసి 4వ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో పది మంది ఎంపిక్యారు. ఎపిసోర్స్ సంస్థ వారు ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు. మెడికల్ కోడింగ్‌కి సంబందించిన ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎం.రమ్య, కె.సుష్మశాంతి, కె.హారిక, ఎం.స్వర్ణలతారెడ్డి, కె.ఐశ్వర్య, జి.నందిని, ఎన్.కిరణ్‌రమ్య, పి.హర్షిత, ఎం.నవ్య, కె.అవినాష్ ఎంపికయ్యారు. వారికి ఏడాదికి రూ.3 లక్షల వేతం ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు ఉన్నతమైన ఉపాధి అవకాశాలను కల్పించడం కోసంక్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామన్నారు. సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి,జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును ఉజ్వలంగా మార్చేందుకు తాము కృషి చేస్తున్నా మన్నారు. కళాశాలలో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించడం కోసం వివిధ ప్రముఖ ఫార్మసీ కంపెనీలతో క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు కళాశాల చైర్‌పర్సన్ ఎన్.శకుంతల మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుంచి ఉపాధి కల్పనే లక్ష్యంగా బోధన ఉంటుందన్నారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులు అభినందించారు

మా బాబును బతికించండి..

కేన్సర్‌తో బాధపడుతున్న బాలుడు
ఆదుకోవాలంటూ తల్లిదండ్రుల వేడుకోలు

ప్రజాశక్తి - గోపాలపురం

లేకలేక కలిగిన మగబిడ్డ కావడంతో ఆ తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు. గారాబంగా పెంచుకుంటున్నారు. కూలిపనులు చేసుకుంటూనే ఉన్నంతలోనే సంతోషంగా ఉంది. ఇటీవల చిన్నారికి వచ్చిన జ్వరంతో ఆ ఇంటి సంతోషం కనుమరుగైంది. ఒక్కగానొక్క కుమారుడు కేన్సర్ బారిన పడటంతో తల్లిదండ్రులు తల్లడిల్లారు. ఆరోగ్యశ్రీ ఆదుకోక, వైద్యం కోసం డబ్బులు లేక ఆసరా కోసం ఎదురు చూస్తున్నారు. తన కుమారుడిని బతికించండి అంటూ చేతులు జోడించి ప్రాధేయపడుతున్నారు...

గోపాలపురం గ్రామానికి చెందిన యంత్రపాటి శ్రీను, విజయ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు తర్వాత మగ బిడ్డ పుట్టాడు. కుమారునికి హర్ష అని పేరుపెట్టుకున్నారు. కూలి పనులు చేసుకుంటూనే ముగ్గురు పిల్లలను చదివిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నెలలో కుమారుడు హర్ష తీవ్రమైన జ్వరానికి గురయ్యాడు. ఎన్ని ఆస్పత్రులు మార్చినా జ్వరం తగ్గలేదు. చివరికి బాలుడుని రాజమండ్రిలోని ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు బాలుడుని పరీక్షించారు. మెడభాగంలో నాలుగు కణుతులు ఉన్నట్టు గుర్తించారు. హైదరాబాదు నుంచి స్పెషలిస్టులను రప్పించి శస్త్రచికిత్స చేసి రెండు కణుతులను తొలగించారు. వాటిని ల్యాబ్‌కు పంపారు. బ్లడ్ కేన్సర్ అని వారు ధ్రువీకరించడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో రాజమండ్రిలో స్వతంత్ర కేన్సర్ ఆసుపత్రికి వెళ్లారు. ఆరోగ్యశ్రీ కార్డులో చిన్నారి పేరు లేకపోవడంతో ఉచితంగా వైద్యం అందించలేమని తెలిపారు. వైద్యానికి రూ.10లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు కోసం సచివాలయానికి వెళ్లినా ఎన్నికల కోడ్ కారణంగా కార్డులు మంజూరు కాలేదు. కొత్త ప్రభుత్వం కూడా ఇంకా అనుమతులు ఇవ్వకపోవడంతో కార్డు లేక చిన్నారికి వైద్యం అందించలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాదులో బసవతారకం ఆసుపత్రికి వెళ్లినా ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో వైద్యం అందించేందుకు నిరాకరించడంతో తిరిగి ఇంటికి వచ్చేశామని తెలిపారు. అప్పటినుంచి ఆరోగ్యశ్రీ కార్డు కోసం తిరుగుతూనే ఉన్నామని వాపోయారు. ఇప్పటివరకు అప్పులు చేసి రూ.4లక్షలు వరకూ ఖర్చు చేశామని, ఇక అప్పు కూడా పుట్టట్లేదని వాపోయారు. రెండు నెలలుగా మందులు కూడా వాడించడం లేదని తెలిపారు. అధికారులు ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పించాలని, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని, తమకు కుమారుడిని బతికించాలని వారు కోరతున్నారు.



కుమారునితో శ్రీను, విజయ దంపతులు

24, 25 తేదీల్లో ఐటిఐలలో అడ్మిషన్లు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

తూర్పు గోదావరి జిల్లా పరిధి లోని ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐలలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 24, 25 తేదీల్లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటిఐలో కౌన్సెలింగ్ జరుగుతుందనిపారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ ఎల్ఆర్ఆర్.క్రిష్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులు అందరూ పదో తరగతి మార్కుల జాబితా, టిసి, స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు పరిశీలన అనంతరం ఇచ్చిన ధ్రువీకరణ పత్రం, ఒరిజినల్, ఒక జత జిరాక్సు కాపీలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు.

కౌన్సిలింగ్ షెడ్యూల్ వివరాలు

ప్రామాణిక గ్రేడ్ పాయింట్స్ ఆధారంగా..

జిపిఎ 10 నుంచి 7 వరకు ఉండి 1 నుంచి 136 వరకు ర్యాంక్ గల విద్యార్థులు జూన్ 24వ తేదీ ఉదయం 9 గంటలకు..

జిపిఎ 6.8 నుంచి 5.7 వరుకు ఉండి 137 నుంచి 270 వరకు ర్యాంక్ గల విద్యార్థులు జూన్ 24వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు..

జిపిఎ 5.7 నుంచి 4.7 వరుకు ఉండి 271 నుంచి 405 వరకు ర్యాంక్ గల విద్యార్థులు జూన్ 25వ తేదీ ఉదయం 9గంటలకు

జిపిఎ 4.7 నుంచి 1.6 వరుకు ఉండి 406 నుంచి 543 వరకు ర్యాంక్ గల విద్యార్థులు జూన్ 25వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు.. తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు. ఎటువంటి ఫోన్ కాల్స్, మెసేజ్‌లు రాని అభ్యర్థులు వారి పదో తరగతి గ్రేడ్ పాయింట్స్ ప్రకారం ఇచ్చిన తేదీల్లో పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలన్నారు.

ఎంపిటిసిలతో ఎంపిపి సమావేశం

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి అధ్యక్షతన శుక్రవారం ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి, సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు, జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూకు గోకవరం మండలం తరపున శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జరగబోయే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూని ఆహ్వానించాలని ఎంపిటిసిలకు సూచించారు. మండల పరిషత్ మరమ్మత్తుల కోసం విన్నవించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.గోవిందు, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-గోకవరం

వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారుల సమీక్ష సమావేశం కోరుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఎడి బి,మల్లికార్జునరావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ మాధవరావు మాట్లాడుతూ గోకవరం మండలంలోని వ్యవసాయ, ఉద్యాన వన సహాకులకు, వివిధ పథకాలకు అర్హత కాబడిన విషయాలపై చర్చించారు. సార్వా పంట యాజమాన్య పద్ధతులు, పిఎం కిసాన్ పథకంలో గ్రామల వారీగా పెండింగ్‌లో ఉన్న రికార్డులపై సమీక్ష చేశారు. గ్రామ స్థాయి అధికారులతో చర్చించారు.మండల వ్యవసాయ అధికారిణి పి రాజేశ్వరి మాట్లాడుతూ వ్యవసాయ సహాయకుల సిబ్బంది కొరతను వివరించగా,తక్కువ పంట విస్తీర్ణం ఉన్న విఎఎ, విహెచ్ఎలకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల వ్యవసాయశాఖ, ఉద్యాన వన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.రైటప్: సమావేశం మాట్లాడుతున్న ఎస్ మాధవరావు

మాదకద్రవ్యాల వినియోగం హానికరం

ప్రజాశక్తి - గోపాలపురం

మాదక ద్రవ్యాల వినియోగం హానికరమని ఎస్ఐబి సిఐ స్వామి విద్యార్థులకు సూచించారు. మద్యానికి, మాదక ద్రవ్యాలకు బానిసలై బంగారు జీవితాన్ని పాడు చేసుకోరాదన్నారు. శుక్రవారం గోపాలపురం కొండవీటి విద్యాసంస్థల్లో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ అండ్ నార్కోటిక్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలైతే వాటిని విడిచి పెట్టడం చాలా కష్టమన్నారు. వాటికి బానిసైతే జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. గంజాయి వంటి మారకద్రవ్యాలతో పట్టుపడితే జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది, గౌతమి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌సి కమ్యూనిటీ హాల్లో సచివాలయాన్ని తరలించాలి

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు మున్సిపాలిటీ సుబ్బరాజుపేటలోని ఎస్‌సి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సచివాలయాన్ని వేరే భవనంలోకి మార్చాలని కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సచివాలయంగా ఉన్న ఈ కమ్యూనిటీ హాల్‌ని రాంబాబు పరిశీలించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ 2018లో టిడిపి ప్రభుత్వం రూ.35 లక్షలతో ఈ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించిందన్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వం కమ్యూనిటీ హాల్‌లో సచివాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దళితుల కోసం కేటాయించిన ఈ భవనంలో సచివాలయాన్ని నిర్వహించడం తగదన్నారు. దళితులు సభలు, సమావేశాలు, ఇతర శుభకార్యాలను నిర్వహించుకునేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. నూతన ప్రభుత్వం తక్షణమే దృష్టిపెట్టి సచివాలయాన్ని వేరే భవనంలోకి మార్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డొంకా రమేష్ పాల్గొన్నారు

కార్టూ'నిజం'



ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే సెయింట్ జోసెఫ్ లక్ష్యం

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం ఆశయమని పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ శిల్పి తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని వేళ్ల చింతలగూడెంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను స్థాపించి 40 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. అప్పటి నుంచి మండలంలో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను సులభమైన పద్ధతిలో బోధించడం తమ ప్రత్యేక అన్నారు. విద్యార్థులను శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తామని తెలిపారు. విద్యతో పాటూ ఆటపాటల్లోనూ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇందు కోసం విశాలవంతమైన ఆటస్థలం ఉందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని తెలిపారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకు పాఠశాలలో సైన్స్‌ఫెయిర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠశాలలో అన్ని తరగతుల నుంచి ప్రతి విద్యార్థీ ఈ విజ్ఞాన ప్రదర్శనలో వారి తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి వారి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈ ఏడాదికి సంబంధి అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.



విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

లయన్స్ క్లబ్ ఆఫ్ మైత్రి తణుకు, ఆధ్వర్యంలో మండలంలోని కె.సావరం ఎంపిపి పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేశారు. హైదరాబాదులో నివాసముంటున్న బిహెచ్‌విఎస్. శ్రీహరిరాజు పుట్టినరోజును పురస్కరించుకుని లయన్స్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు 40 ప్లేట్లు, 40 గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుంకట్ల వెంకటరత్నం, అక్కల నాగరాజు, ఎ.బాలాజి, వై.శ్రీనివాస్, ఎస్‌వి.సతీష్‌బాబు, బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గ్లాసులు, ప్లేటులు అందిస్తున్న లయన్స్ సభ్యులు

నేటికీ అందని ధాన్యం బకాయిలు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 26 నుంచి ఆర్‌బికెల ద్వారా ఆనాటి ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నేటికీ బకాయిలు చెల్లించలేదని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి కెవికె.రంగారావు అన్నారు. ఈ ధాన్యం తాలూకా డబ్బులు జగన్ ప్రభుత్వం వారికి కావలసిన గుత్తే దారులకు, ఇతర పథకాలకు మళ్లించి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభించిందన్నారు. ధాన్యం అమ్మి 56 రోజులు అయ్యిందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం ధాన్యం అమ్మిన రైతులకు 14 రోజుల్లో డబ్బు జమచేసేదన్నారు. ధాన్యం బకాయిలు రాక పెట్టుబడులకు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల ఆవేదన అర్థం చేసుకుని వారికి రావాల్సిన బకాయిలు త్వరిత గతిన ఇప్పించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా సెబ్ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని దొండపూడి గ్రామంలో శుక్రవారం దాడులు నిర్వహించినట్లు సెబ్ సిఐ కెవి.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో 20 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఆయన వెంట ఎస్ఐ పి .సుధీర్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘటన స్థలంలో సుబ్బారావు మృతదేహం

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

216(ఏ)నెంబరు జాతీయ రహదారిపై చెముడులంక ధనలక్ష్మి ఆలయం ఎదురుగా గురువారం అర్ధరాత్రి బైకును కారు ఢీకొన్న ఘటనలో ఒక రైతు మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చెముడులంకకు చెందిన గల్లా సుబ్బారావు (56) రైతువారి పనులు చేసుకుంటూ ఉంటారు. ఎప్పటిలాగే తన పొలంలో పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో బైక్ పై రోడ్డు దాటుతున్నాడు. ఇంతలో రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి బైకును ఢీకొంది. తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే సుబ్బారావు మృతి చెందరన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద మతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మన్నీరవుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న హైవే పోలీస్ సిబ్బంది,నేషనల్ హైవే రోడ్ సేఫ్టీ సిబ్బంది కలిసి ట్రాఫిక్ ను నియంత్రించారు.



డీజిల్ వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్న అధికారులు

డీజిల్ స్వాధీనం : డ్రైవర్ అరెస్టు

ప్రజాశక్తి -కాజులూరు

అక్రమంగా తరలిస్తున్న డీజిల్‌ను స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్టు రాజమండ్రి విజిలెన్స్ ఎస్ఐ టి.జగన్ మోహన్ రెడ్డి, ఎంఎస్ఒ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. కోలంక వద్ద సాధారణ తనిఖీల్లో భాగంగా యానాం నుంచి పెదపూడి వెళుతున్న వ్యాన్‌ను తనిఖీ చేయగా 16 పీపాల్లో ఉన్న 3200 లీటర్ల డీజిల్‌ను గుర్తించామని తెలిపారు. గొల్లపాలెం స్టేషన్‌లో వ్యాన్, డ్రైవర్‌ను అప్పగించి ఐఒసి పెట్రోల్ బంక్‌లో డీజిల్ అప్పగించినట్లు ఆయన తెలిపారు. డీజిల్ విలువ రూ.2,72,000 ఉంటుందని వారు తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది కుమార్, కిషోర్, విఆర్ఒ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

యానాం వార్తలు

కామిశెట్టి సావిత్రికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో మేయర్‌గా పని చేసిన కామిశెట్టి సావిత్రి వర్ధంతి సందర్భంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమెకు ఘనంగా నివాళుర్పించారు. స్థానిక ఫెర్రీ రోడ్డులోని ఆమె విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రాజశేఖరన్, పైడికొండల రాజబాబు, భగవాన్, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఫ్రీజర్ బాక్స్‌ల ఏర్పాటు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలను భద్రపరిచే ఫ్రీజర్లు కొంతకాలంగా పని చేయడం లేదని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పుదుచ్చేరి హోమ్ శాఖమంత్రి నమశ్శివాయం, ఆరోగ్యశాఖ అధికారి శ్రీరాములతో ఫోన్లో మాట్లాడినట్లు పేర్కొన్నారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారని వారం, పది రోజుల లోపు నూతన ఫ్రీజర్ బాక్స్ లను ఏర్పాటు చేస్తామన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం

ప్రజాశక్తి-యానాం



మిషన్ శక్తి ఆధ్వర్యాన యోగా డే

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రాజశేఖరన్, ప్రభుత్వ ఆసుపత్రి డిడిటి రవి శంకర్, ఇతర శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఐటిఐ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మిషన్ శక్తి కో ఆర్డినేటర్ రిపిక రోజెలిన్ ఆధ్వర్యంలో యోగా విశిష్టతను వివరించారు. వారితో యోగ ఆసనాలు వేయించారు. ప్రభుత్వాసుపత్రిలో డిడి రవిశంకర్ ప్రసాద్, మిషన్ శక్తి బృందం సభ్యులు మహాలక్ష్మి, సత్య సుధ, తేజస్విని, పుణ్య లక్ష్మి, విజయ కుమారి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో ఖాళీ సీట్ల భర్తీకి ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లొమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్, సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో ఖాళీ సీట్లను ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపల్ వేలాయుధం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూకు వచ్చేవారు ఈ నెల 26నఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల్లోపు హాజరవ్వాలని కోరారు. ఈ అవకాశాన్ని పుదుచ్చేరి, ఇతర రాష్ట్ర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



వేణును అందిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్ అధ్యాపక బృందం

అమరావతి విట్‌లో వేణుకు ప్రవేశం

ప్రజాశక్తి-కాజులూరు

అమరావతి విట్ కళాశాలలో కాజులూరు విద్యార్థిని కేతా వేణుకు ఉచిత ప్రవేశం లభించిందని కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కాజులూరు ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన వేణును సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన అమరావతి విట్ కళాశాలలో బి.టెక్ చదివేందుకు కేత వేణు ఉచిత ప్రవేశం లభించిందని నాలుగు ఏళ్లపాటు ఎటువంటి ఫీజులు చెల్లించకుండా చదివేందుకు అవకాశం కలిగిందన్నారు. ఇంటర్మీడియట్లో 1000 మార్కులకు 974 మార్కులు సాధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ కళాశాలలలో అత్యధిక మార్కులు సాధించినట్టు తెలిపారు.

వైసిపి శిలాఫలకాలు ధ్వంసం

అనుమానంతో ఇద్దరు టిడిపి వ్యక్తులపై దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెంకటాయపాలెంలో గుర్తు తెలియని వ్యక్తులు నూతన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైసిపి పార్టీకి చెందిన శిలాఫలకాలను, జెండా దిమ్మను గురువారం తెల్లవారుజామున ధ్వంసం చేశారు. దీనిపై ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ సతీష్‌కుమార్, సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శిలాఫలకం, జెండా దిమ్మను పగుల గొట్టారనే అనుమానంతో టిడిపికి చెందిన అయినాల మణికంఠ, అయినాల వేణులపై కొందరు దాడి చేశారు. గాయపడిన వారిని గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు, టిడిపి నాయకులు తెలిపారు.

పాస్‌పోర్ట్ పోయినది

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం, మునిపల్లి గ్రామం డోర్ నెం:3-37 దేంద్రాసి అంజలమ్మ అనే నా యొక్క పాస్‌పోర్ట్ నెం:M6525749 మునిపల్లి నుంచి నిడదవోలు వెళ్లే దారి మార్గంలో పోయింది. కావున ఎవరికైనా దొరికినచో అందజేయగలరు.

దేంద్రాసి అంజలమ్మ భర్త:రాజు

ఫోన్ నెంబరు:7995636533

ఫిషింగ్ హార్బర్ పరిశీలన

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి



గట్టును పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

పిఠాపురం మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేట ముగించుకుని వస్తున్న మత్స్యకారులకు అనువైన స్థలం లేకపోవడంతో గట్టుకు ఢీకొని బోట్లు ధ్వంసం అవడమే కాక మత్స్యకారులు ప్రాణాలు సైతం కోల్పోతున్నారని తెలిపారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి ఇక్కడ సమస్యను తెలుపుతామన్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి, చోడిపల్లి ప్రసాద్, కొర్ని రమణ, సూరాడ రాజు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, చిన కొత్తలంక

ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

తేది.21-06-2024

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, చిన కొత్తలంక గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరము ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అయిటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు సదరు టెండర్లను ది. 28-06-2024 తేదీ సాయంత్రం 5 గంటల లోపు గేదెల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారికి గాని లేదా వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లను 28-06-2024 తేదీ సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి యొక్క అయిటము వివరము	ధరావత్తు
1	ప్రజారోగ్య మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్	200/-
2	స్టేషనరీ & బుక్స్ అండ్ ఫారమ్స్	200/-
3	శానిటేషన్ మరియు ఇతర పనుల నిమిత్తం NMR సప్లయి చేయుట	200/-
4	వీధి దీపముల విడిభాగములు సప్లయి చేయుట	200/-

శ్రీమతి పొత్తూరి శ్రీ ఉమారాణి, సర్పంచ్, గ్రామపంచాయతి - చిన కొత్తలంక
సం/- ఐ.నాగార్జున, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతి - చిన కొత్తలంక

గ్రామపంచాయతీ కార్యాలయము, కొత్తలంక

ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

తేది.21-06-2024

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, కొత్తలంక గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరము ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అయిటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు సదరు టెండర్లను ది. 28-06-2024 తేదీ సాయంత్రం 5 గంటల లోపు గేదెల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారికి గాని లేదా వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లను 28-06-2024 తేదీ సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి యొక్క అయిటము వివరము	ధరావత్తు
1	ప్రజారోగ్య మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్	200/-
2	స్టేషనరీ & బుక్స్ అండ్ ఫారమ్స్	200/-
3	శానిటేషన్ మరియు ఇతర పనుల నిమిత్తం NMR సప్లయి చేయుట	200/-
4	వీధి దీపముల విడిభాగములు సప్లయి చేయుట	200/-

శ్రీమతి గుత్తుల కళ్యాణి, సర్పంచ్, గ్రామపంచాయతి - కొత్తలంక
సం/- కె.దుర్గాప్రసాద్, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతి - కొత్తలంక

గ్రామపంచాయతీ కార్యాలయము, కర్రివానిరేవు

ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

తేది.21-06-2024

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, కర్రివానిరేవు గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరము ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అయిటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు సదరు టెండర్లను ది. 27-06-2024 తేదీ సాయంత్రం 5 గంటల లోపు గేదెల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారికి గాని లేదా వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లను 27-06-2024 తేదీ సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి యొక్క అయిటము వివరము	ధరావత్తు
1	ప్రజారోగ్య మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్	200/-
2	స్టేషనరీ & బుక్స్ అండ్ ఫారమ్స్	200/-
3	శానిటేషన్ మరియు ఇతర పనుల నిమిత్తం NMR సప్లయి చేయుట	200/-
4	వీధి దీపముల విడిభాగములు సప్లయి చేయుట	200/-

శ్రీమతి కాశి భాగ్యలక్ష్మి, సర్పంచ్, గ్రామపంచాయతి - కర్రివానిరేవు
సం/- ఐ.నాగార్జున, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతి - కర్రివానిరేవు

పవన్ కళ్యాణ్ నిర్ణయంపై కుడుపూడి హర్షం

ప్రజాశక్తి-తాళ్లరేవు

ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేస్తూ డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఎఎంసి మాజీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అత్తిలి బాబూరావు, విళ్ళ వీరతో కలిసి ఆయన పి.మల్లవరంలో విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగం బలోపే తానికి ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మరింత ఉపకరిస్తుం దన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి-మామిడికుదురు

పాము కాటుకు మహిళ మృతి చెందింది. వివరాలు ఇవి.. పాశర్లపూడి బాడవ కు చెందిన వనమాడి అంజలీదేవి (38) ఈనెల 20న ఉదయంసమయంలో ఇంటివద్ద వాకిలి తుడుస్తోంది. ఈ సమయంలో విషసర్పం ఆమెను కాటువేసింది. దీంతో అమలాపురం శ్రీనిధి ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్టు ఆమె భర్త శ్రీమన్నారాయణ నగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు నగరం ఎస్ఐ సురేశ్ తెలిపారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, కొమానపల్లి

ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

తేది.21-06-2024

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, కొమానపల్లి గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరము ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అయిటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు సదరు టెండర్లను ది. 27-06-2024 తేదీ సాయంత్రం 5 గంటల లోపు గేదెల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారికి గాని లేదా వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లను 27-06-2024 తేదీ సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి యొక్క అయిటము వివరము	ధరావత్తు
1	ప్రజారోగ్య మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్	200/-
2	స్టేషనరీ & బుక్స్ అండ్ ఫారమ్స్	200/-
3	శానిటేషన్ మరియు ఇతర పనుల నిమిత్తం NMR సప్లయి చేయుట	200/-
4	వీధి దీపముల విడిభాగములు సప్లయి చేయుట	200/-

శ్రీమతి కశి ఇందిర, సర్పంచ్, గ్రామపంచాయతి - కొమానపల్లి
సం/- కె.దుర్గాప్రసాద్, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతి - కొమానపల్లి

పాతకోట గ్రామంలో తాగునీటి సమస్య

వారం రోజులుగా రంగు మారిన నీరే సరఫరా

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పాతకోట గ్రామంలో మంచినీటి సమస్య ఉత్పన్నమైంది. ఇక్కడ గత వారం రోజులుగా మంచినీరు రంగు మారి సరఫరా అవుతోంది అని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు మంచినీటి చెరువులో నీళ్ల అయిపో యినప్పటికీ నేటికీ చెరువులో మంచి నీటిని నేటికీ నింపలేదని, దీంతో రంగు మారిన నీళ్ల సరఫరా అవుతున్నాయని గ్రామస్తుడు కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యం 'ప్రజాశక్తి'కి తెలిపారు. వెంటనే చెరువును మంచినీటితో నింపి మంచినీటి సరఫరా పునరుద్ధరించాలని రక్షిత మంచినీటిని స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామ కార్యదర్శి వివరణ

మంచినీటి రంగు మారడం చెరువులో నీరు లేకుండా పోవడంపై గ్రామ కార్యదర్శి శీతంశెట్టి సుబ్బారావు ను వివరణ కోరగా చెరువులో వేసవిలో మంచినీరు అయిపోయిందన్నారు. ప్రస్తుతం ఫిల్టర్ బెడ్ లో శుభ్రపరిచామని అన్నారు. మిగిలిన నీటిని పూర్తిగా ఇంజన్లతో తోడించి, మంచినీటిని నింపుతామని, నీరు తక్కువగా ఉండటం వల్ల ఫిల్టర్ అయినప్పటికీ రంగు మారి నట్లు కనిపిస్తున్నాయని అన్నారు. అయితే నీటి స్వచ్ఛత కోసం కలపాల్సిన లిక్విడ్స్ ను కలిపితే నీరు తెల్లగా మారుతుందని, ఫిల్టర్ బెడ్లను శుభ్రపరిచి సిద్ధంగా ఉంచామన్నారు. నాలుగు ఐదు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని కార్యదర్శి వివరించారు.



నీరు లేకుండా ఎండగట్టిన మంచినీటి చెరువు (ఇన్‌సెట్)లో రంగు మారిన తాగునీరు

డిపాజిట్ బాండ్ పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ కాపురస్తురాలు వెంపాడి మహేష్ దుర్గాప్రసాద్ గారి భార్య వెంపాడి దుర్గా భవాని గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

వెంపాడి దుర్గా భవాని అను నేను నా కష్టార్జిత సొమ్మును కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌లో డిపాజిట్ చేసిన 1 లక్ష రూపాయలు బాండ్ డాక్యుమెంట్‌ను 11-6-2024వ తేదీన జిరాక్స్ తీసుకొనుటకు మా ఇంటి నుండి బాలాచెరువు సెంటర్‌కు బయటకు తీసుకువెళ్ళి దారిలో చేజార్చుకున్నాను.

Bond Number: AP-001-FD-1-331176

కావున పైన ఉదహరించిన డిపాజిట్ బాండ్ మాకు తెచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

VEMPADI DURGA BHAVANI
W/o. Vempadi Mahesh Durga Prasad
D.No. 23-5-23, Avasarala vari Veedhi
GGH Backside, Kakinada-533001
Cell: 9391581114

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు సివిల్ జడ్జి (Junior Division)

ఒ.ఎస్.నెం.102/2021

బిట్వీన్ :
యడ్లపల్లి లక్ష్మీ రేఖ ...వాది
అండ్
పంపన రామకృష్ణ (Died) అండ్ వగైరా ...ప్రతివాదులు
టు
D-2: పంపన కృష్ణవేణి, భర్త రామకృష్ణ (Died) డోరునెం.4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
D-3: పంపన కార్తక్, తండ్రి రామకృష్ణ (Died) డోరునెం.4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
D-4: పంపన తేజ ఫణిశ్రీ, తండ్రి రామకృష్ణ (Died) డోరునెం.4-376, పాత గోగులపాడు గ్రామం, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు గ్రంథములో 1వ ప్రతివాది పంపన రామకృష్ణ గారు మరణించినందున వారి ముఖ్య వారసులైన మిమ్ములిని ప్రతివాదులుగా చేయమని కోరుచూ దాఖలు చేసిన దావాలో నోటీసులు మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా Evade చేయుచున్నందున శ్రీకోర్టు వారి ఉత్తర్వులకు గాను ది.28.06.2024న అమలు జరుపుటకు వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని ఎడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

తాడేపల్లిగూడెం
తేది.21.6.2024

బి.వి.ఎస్.ఆర్.కె.మనోహర్
తోట జగదీష్‌కుమార్
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.
సెల్: 9441054463, 8096026627

గ్రామపంచాయతీ కార్యాలయము, గేదెల్లంక

ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

తేది.21-06-2024

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, గేదెల్లంక గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరము ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అయిటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు సదరు టెండర్లను ది. 28-06-2024 తేదీ సాయంత్రం 5 గంటల లోపు గేదెల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారికి గాని లేదా వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లను 28-06-2024 తేదీ సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి యొక్క అయిటము వివరము	ధరావత్తు
1	ప్రజారోగ్య మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్	200/-
2	స్టేషనరీ & బుక్స్ అండ్ ఫారమ్స్	200/-
3	శానిటేషన్ మరియు ఇతర పనుల నిమిత్తం NMR సప్లయి చేయుట	200/-
4	వీధి దీపముల విడిభాగములు సప్లయి చేయుట	200/-

శ్రీ సానబోయిన పల్లయ్య, సర్పంచ్, గ్రామపంచాయతి - గేదెల్లంక
సం/- జె.వి.వి.సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతి - గేదెల్లంక

గ్రామపంచాయతీ కార్యాలయము, అనాతవరం

ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు నోటీసు

తేది.21-06-2024

యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, అనాతవరం గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరము ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అయిటములు సప్లయి చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు సదరు టెండర్లను ది. 27-06-2024 తేదీ సాయంత్రం 5 గంటల లోపు గేదెల్లంక గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారికి గాని లేదా వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. దాఖలు కాబడిన టెండర్లను 27-06-2024 తేదీ సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. కావున ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేసుకోవలసిందిగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి యొక్క అయిటము వివరము	ధరావత్తు
1	ప్రజారోగ్య మందులు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్	200/-
2	స్టేషనరీ & బుక్స్ అండ్ ఫారమ్స్	200/-
3	శానిటేషన్ మరియు ఇతర పనుల నిమిత్తం NMR సప్లయి చేయుట	200/-
4	వీధి దీపముల విడిభాగములు సప్లయి చేయుట	200/-

మిమ్మితి చిరంజీవి సుబ్రహ్మణ్య శాస్త్రి, సర్పంచ్, గ్రామపంచాయతి - అనాతవరం
సం/- జె.వి.వి.సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతి - అనాతవరం